## గిరిజన హక్కులను కాలరాస్తున్న కేంద్రంపై పోరాడాలి

- ఆదివాసి జాతీయ సమావేశాల్లో నేతలు పిలుపు



5

కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
సోమవారం 17 మార్చి 2025 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

## ఖమ్మం డీఎంఓ ఎంఏ అలీం

# అక్రమాలపై పోరుబాట

- గిరిజన సంఘాల ఐక్య వేదిక రాష్ట్ర కో ఆర్డినేటర్ రాజేష్ నాయక్
- డీఎంఓ తీరును నిరసిస్తూ ఈ నెల 28న చలో ఖమ్మం కలెక్టరేట్
- డీఎంఓ అక్రమాలపై మంత్రి తుమ్మల చర్యలు తీసుకోవాలి..
- విలేకరుల సమావేశంలో గిరిజన సంఘాల ప్రతినిధులు





ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి

ఖమ్మం జిల్లా మార్కెట్ అధికారి ఎంఏ అలీం, ఏన్కూర్ వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి అవినీతి, అక్రమాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మార్చి 28వ తేదీ శుక్రవారం ఉదయం 11-00 గంటలకు ధర్నా నిర్వహిస్తున్నట్టు ఈ ధర్నా కార్యక్రమంలో రైతు సంఘాలు, ప్రజా సంఘాలు, రైతులు పాల్గొని జయప్రదం చేయాలని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు, గిరిజన సంఘాల ఐక్య వేదిక రాష్ట్ర కొ ఆర్డినేటర్ రాజేష్ నాయక్ పిలుపునిచ్చారు. ధర్మసోత్ దశరధ్ నాయక్. ఎల్ హెచ్ పి ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు. రాష్ట్ర ఉపాధ్యాక్షుడు. భూక్య పంతులు నాయక్. కార్యదర్శి గూగులోతు కృష్ణ నాయక్. వైరా నియోజకవర్గ ఇన్చార్జి లకావత్ నాగేశ్వర నాయక్. జిల్లా నాయకులు. బానోతు నందు నాయక్. సాయి నాయక్. శ్రీనివాస్ నాయక్ తదితరులు ఆదివారం ఖమ్మం ప్రెస్ క్లబ్ లో మీడియాతో మాట్లాడారు. ఖమ్మం ఉమ్మడి జిల్లాలో రైతులు పండించుకున్న పత్తి, మిర్చి పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి మిగతా 2లో..

## ముఖ్యమంత్రి వర్యా ఆలకించండి...

- సీఎం రేవంత్‌కు మేళ్లచెరువు లేఖ
- తెలుగు యూనివర్సిటీ పేరు మార్చ వద్దు...
- ఆర్య వైశ్య సమాజం తరపున వినతి

6







## ముస్లింల ప్రేమ అభిమానం మరువను..

- రాష్ట్రమంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

6

## దళితులు అంటే బీఆర్ఎస్‌కు ఎప్పుడూ చులకనే

- స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను అవమానించడమే నిదర్శనం
- నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు మహమ్మద్ జావేద్, రాష్ట్ర హస్తకళా చైర్మన్ నాయుడు సత్యం
- కేటీఆర్, జగదీష్ రెడ్డి ల దిష్టి బొమ్మలు దహనం



4

## జిల్లా న్యాయ సేవ సంస్థ సభ్యుడిగా మందడపు



వనం నాగయ్య, కెరటం న్యూస్ ప్రతినిధి

ఖమ్మం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సభ్యులుగా సీనియర్ న్యాయవాదులు మందడపు శ్రీనివాసరావు, పి. సంధ్యారాణి మరియు సామాజిక కార్యకర్త డాక్టర్ డి పూర్ణ చంద్ర రావు లను నియమిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. న్యాయ సేవాధికరణల చట్టం ప్రకారం జిల్లా న్యాయ సేవ సంస్థ అధ్యక్షులుగా జిల్లా జడ్జి ఉండగా జిల్లా కలెక్టర్ కమిషనర్ ఆఫ్ పోలీస్ చీఫ్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ప్రభుత్వ న్యాయవాదులు ఎక్స్ అఫీషియో సభ్యులుగా కొనసాగుతారు. వీరితోపాటు ప్రముఖ సామాజిక కార్యకర్త, ప్రముఖ న్యాయవాది మరియు న్యాయ సేవా సంస్థల కార్యకలాపాలపై ఆసక్తి ఉన్న ప్రముఖులను సభ్యులుగా నియమిస్తారు. ఈ కేటగిరీలలోని ప్రస్తుతం సభ్యులను రాష్ట్ర హైకోర్టు సూచనల మేరకు రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. వీరు రెండు సంవత్సరాల పాటు ఈ పదవిలో కొనసాగుతారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సమావేశాలలో వీరు జిల్లా జడ్జి, కలెక్టర్ ఎస్పీ లతోపాటు సభ్యులుగా పాల్గొంటారు.

## నూతన వధూవరులకు ఎంపీ వద్దిరాజు ఆశీస్సులు



ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర నూతన వధూవరులు సంతోష్ రెడ్డి-సంగీతలను ఆశీర్వదించారు.పటాన్ చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సోదరుడు మధుసూదన్ రెడ్డి-కల్పన దంపతుల పెద్ద కుమారుడు సంతోష్ రెడ్డి పెళ్లి మైనేని రవికుమార్-వాణి దంపతుల పెద్ద కూతురు సంగీతతో హైదరాబాద్ హైటెక్స్ ప్రాంగణంలో శనివారం ఉదయం ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర పుష్పగుచ్ఛమిచ్చి, అక్షింతలు వేసి నూతన వధూవరులు సంతోష్ రెడ్డి-సంగీతలను ఆశీర్వదించారు.వారి తల్లిదండ్రులు,కుటుంబ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## మాజీ ఎంపీపీకి ఎంపీ వద్దిరాజు పరామర్శ



ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ముదిగొండ మాజీ ఎంపీపీ సామినేని హరి ప్రసాద్ ని మేడేపల్లి లోని వారి నివాసంలో పరామర్శించడం జరిగింది అనారోగ్యం కారణంగా ఇటీవల వారి సతీమణి సామినేని నాగమణి పరమర్దించినారు.ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఖమ్మం మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమలరాజ్ తో కలిసి ముదిగొండ మండలం మేడేపల్లి గ్రామం లోని వారి నివాసంలో చిత్ర పఠానికి పుల్లు జల్లి శ్రద్ధాంజలి ఘటించారు.

# ఖమ్మం డీఎంఓ ఎంఏ అలీం

# అక్రమాలపై పోరుబాట

(మొదటిపేజీ తరువాయి..)

తెలియ పరిచినప్పటికీ, ట్రేడర్స్, దళారులు సిండికేట్ అయి, జిల్లా మార్కెట్ అధికారి, వ్యవసాయ మార్కెట్ కార్యదర్శులు దళారులు ఇచ్చే కాసులకు ఆశపడి రైతులు తెచ్చిన నాణ్యత గల పంటను నాణ్యత లేదని సాకులు చెపుతూ రైతుల వద్ద తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నందున రైతులకు అన్యాయం జరుగుతుందని తెలియపరిచినా వారిపై శాఖాపరమైన ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంపై ఆంతర్యం ఏమిటో గౌరవ మంత్రివర్యులె చెప్పాలని ప్రశ్నించారు. ఖమ్మం జిల్లా, మార్కెట్ అధికారి, ఏన్కూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీకి ఎంఏ అలీం ఇంచార్జిగా వారి పర్యవేక్షణలో, ఏన్కూర్ మార్కెట్ కార్యదర్శి భూక్యా బజారు సబ్ యార్డ్ జూలూరుపాడు ప్రత్తి మార్కెట్ కోసం వ్యవసాయ భూమి సర్వే నెంబర్ 198/199 లో ఎకరములు 3.20 గుంటలు భూమికి చేసుకున్న కౌలు ఒప్పందానికి గాను తాళ్ళూరి నవీన్ కి చెల్లించిన కౌలు అమౌంట్ రూ.1,30,000/- (అక్షరాల ఒక లక్ష ముప్పై వేల రూపాయలు) చెల్లించారని చెపుతున్నారు. జిల్లా మార్కెట్ కార్యాలయం నుండి ఎటువంటి అనుమతి ఇవ్వలేదని సమాచారం హక్కు చట్టం-2005 ద్వారా తెలియపరిచినారు. ఈ యొక్క అనుమతి అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ వ్యవసాయ మార్కెట్ జారీ చేసిన జీఓ నెంబర్ 58 ప్రకారం ఏన్కూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలో ఏన్కూర్, జూలూరుపాడు మండలాలలో గిరిజనేతరులకు లైసెన్స్ పొంది ఉంటె ఏజెన్సీ ప్రాంతంలో వర్తించదు. ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనేతరులకు వ్యాపారం చేసే హక్కు లేదని చట్టం చెప్తున్నది. ఏజెన్సీ చట్టాలు 1/59, అర్/డబ్ల్యూ, 1/70 చట్టం, 1996 పీసా చట్టం ప్రకారం కొనుగోలు అమ్మకాలు, వ్యాపారం గిరిజనులకు మాత్రమె చేయాలని చట్టం చెపుతుంది. గిరిజనేతరులలో లైసెన్స్ పొందిన వారు, 20 మంది ఓసీ కులానికి చెందిన వారు, 7 గురు బీసీ కులానికి చెందిన వారు, మొత్తం 27 మంది సభ్యుల లైసెన్స్ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లా డీఎంఓ



అండతో, మిర్చి ట్రేడర్స్ నాణ్యత లేదని సాకులు చెపుతో కొనుగోలులో జాప్యం చేయడం వలన యార్డులో మించి నిల్వలు పెరిగిపోయి రైతులకు నిరాశ కలిగించి, రోజులు గడిచిన తర్వాత రైతులు చేసేది ఏమీ లేకపోవడంతో దళారులకు తక్కువ ధలకు మిర్చి విక్రయించడం వలన రైతులకు తీవ్ర నష్టం కలిగిస్తున్నారు. ఇది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ఖమ్మం జిల్లా డీఎంఓ అండతో పత్తి కొనుగోలు దళారీలతో చేతులు కలిపి పాటి చేతికి వచ్చినప్పటి నుండి ఇప్పటి వరకు జరిగిన అంతం %-% పత్తి లారీ లోడ్ మార్కెట్ చెస్ కట్టించుకోకుండా రైతు నుండి డీలర్లు పత్తి కొనుగోలు చేసినట్టు చూపిస్తూ వేరే రాష్ట్రాలకు తరలిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. ఇది వాస్తవం కాదా అన్నారు. ఖమ్మం జిల్లా మార్కెటింగ్ అధికారి అండతో - ఖమ్మం, మధిర, మద్దులపల్లి, నేలకొండపల్లి, వైరా వ్యవసాయ మార్కెట్ కమిటీల పరిధిలోని సీసీఐ సెంటర్లలో రైతుల పాసు పుస్తకాలు, ఆధార్ కార్డులు చూపుతూ, పత్తి కొనుగోలు దారులు మరియు మిల్లర్లు, దళారులు వేరే అకౌంటులో పేమెంట్ చేసుకుని రైతులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారు. రైతులు సీసీఐ సెంటర్ ల దగ్గర పత్తి అమ్మడానికి వెళితే, తేమ శాతం ఉందని కొనుగోలు చేయకుండా, రైతులు వాహనాల మీద తీసుకొని వచ్చిన పత్తిని ఏమి చేయాలో దిక్కు తోచక మిల్లు యజమానులకు రూ.5,500 ల నుండి రూ.6,000 ల వరకు తక్కువ ధరకు అమ్ముతున్నారు. అదే పత్తిని సీసీఐ సెంటర్ లో మిల్లు యజమానులు, దళారులు రూ.7,521 లకు విక్రయిస్తూ రైతులకు తీవ్ర నష్టం కలిగిస్తున్నారు. ఈ విషయమై రైతులు జిల్లా మార్కెటింగ్ అధికారికి, మార్కెట్ కమిటీ కార్యదర్శికి ఫిర్యాదు చేసినప్పటికీ, సదరు మిల్లర్ల వద్ద, దళారుల వద్ద ముడుపులు తీసుకుని అధికారులు మిల్లర్లపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం లేదని ఆరోపించారు. ఖమ్మం జిల్లా, జిల్లా ఇంచార్జ్ మార్కెట్ అధికారి బాధ్యతలు స్వీకరించి, అనంతరం జిల్లా మార్కెట్ అధికారి గా పూర్తి బాధ్యతలు స్వీకరించిన ఎంఏ అలీం ఖమ్మం జిల్లాలో విధులు కొనసాగించిన కాలంలో, మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలో కాంట్రాక్టర్ ఇచ్చిన కాసులకు ఆశపడి, నూతన మార్కెట్ ను నాణ్యత లేని గోడౌన్ నిర్మాణం చేశారని ఆరోపించారు. ఇట్టి నిర్మాణంలో అనేక అవకతవకలకు పాల్పడినట్లు తెలియవచ్చింది. సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లా లో వివిధ ఉత్సవాల కోసం మీటింగ్ ల కోసం మరియు వివిధ అధికారుల పర్యటనల సందర్భంగా జరిగే వివిధ నిధుల వినియోగంలో ఆయన అనేక అవినీతి అక్రమాలకు పాల్పడినట్లు తెలిసింది. ఈ విషయమై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో డీఎంఓ గా ఎంఏ అలీం పనిచేసిన కాలంలో (తేది: జూన్-2021 నుండి 05-09-2024 వరకు), వివిధ ఉత్సవాల కోసం, మీటింగ్ ల కోసం, వివిధ అధికారుల పర్యటనల సందర్భంగా జరిగే వివిధ నిధుల వినియోగంలో ఆయన అనేక అవినీతి అక్రమాలకు పాల్పడినట్లు తెలిసింది. ఈ విషయమై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో డీఎంఓ గా ఎంఏ అలీం పనిచేసిన కాలంలో (తేది: జూన్-2021 నుండి 05-09-2024 వరకు), గత ప్రభుత్వం గొర్రెల పంపిణీ కోసం స్కీములో గొర్రెలు కొనుగోలు చేసినట్లు చూపుతూ, మంజూరు అయిన నిధులను దుర్వినియోగం చేసి అవినీతి అక్రమాలకు పాల్పడినారు, ఇది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ఇలాంటి వివిధ అంశాలపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. పై అంశాలను పరిశీలించి, ప్రభుత్వం ఒక ప్రత్యేక కమిటీని నియమించి, వ్యవసాయ అధికారుల అవినీతి, అక్రమాలపై, డీలర్లు, ట్రేడర్లు, దళారులపై సమగ్ర విచారణ జరిపించి రైతులను ఆదుకొని తగిన న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# నూతన వధూవరులకు ఎంపీ వద్దిరాజుతో కలిసి హీరో సుమన్ ఆశీస్సులు



ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ప్రముఖ సినీ హీరో సుమన్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు లింగాల కమల్ రాజ్,కూరాకుల నాగభూషణం, తోట వీరభద్రం లతో కలిసి నూతన వధూవరులు దివ్య-వంశీకృష్ణ చైతన్యలను ఆశీర్వదించారు.జల్లెల శ్రీనివాసరావు-నిర్మల కూతురు దివ్య పెళ్లి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అల్వాల్ మండలం సాయినగర్ కాలనీ వాస్తవ్యులు నిమ్మల కాశీనాథ్ యాదవ్-సునంద రాణిల ఏకైక కుమారుడు వంశీకృష్ణ చైతన్యతో ఖమ్మంలో ఆదివారం ఉదయం ఘనంగా జరిగింది.కిన్నెరసాని థియేటర్ ఎదురుగా కిరాణం,జాగిరి మర్చంట్ ఏసీ ఫంక్షన్ హాలులో జరిగిన ఈ పెళ్లికి ఎంపీ రవిచంద్ర హీరో సుమన్, బీఆర్ఎస్ నాయకులు లింగాల కమల్ రాజ్,నాగభూషణం, తోట వీరభద్రం తదితర ప్రముఖులతో కలిసి హాజరై



పుష్పగుచ్ఛమిచ్చి అక్షింతలు వేసి ఆశీస్సులు అందజేశారు.వారి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# సేవకు చిరునామా నామ

- ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఘనంగా మాజీ ఎంపీ నామ జన్మదిన వేడుకలు
- నియోజకవర్గ కేంద్రాల్లో పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు
- నామ క్యాంప్ కార్యాలయంలో పుట్టిన రోజు వేడుకలు

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ప్రజల సేవ కొరకు నిత్యం పరితపించే నాయకుడు, సేవకు చిరునామా అయిన బిఆర్ఎస్ లోక్‌సభ పక్ష మాజీ నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వర రావు పుట్టినరోజు సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజక











వర్గ కేంద్రాలు, మండల కేంద్రాల్లో పార్టీ శ్రేణులు, అభిమానులు, శ్రేయోభిలాషులు ఆయన జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంతేకాకుండా జిల్లా వ్యాప్తంగా నామ అభిమానులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయా మండలాల్లోని పలు దేవాలయాల్లో పూజలు నిర్వహించారు. ఖమ్మం కార్పొరేషన్, ఎన్ఎస్పీ క్యాంప్, రామగిరి లోని శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయంలో నామ పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. క్యాంప్ కార్యాలయ ఇంచార్జి కనకమేడల సత్యనారాయణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా నామ కుటుంబ సభ్యుల గోత్ర నామంపై అర్చన నిర్వహించి, స్వామివారికి విశేష పూజలు నిర్వహించి, వేదపండితుల ఆశీర్వాదం పొందారు. ఆ తర్వాత ఖమ్మంలో జూబ్లీపురలోని నామ క్యాంప్ కార్యాలయంలో జరిగిన జన్మదిన వేడుకల్లో కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ వేడుకకు ముఖ్య అతిధులుగా డీసీసీబీ మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆర్జేసీ కృష్ణ ఆధ్వర్యం లో కేక్ కట్ చేసి మాట్లాడినారు. ఆర్జేసీ కృష్ణ మాట్లాడుతూ, ప్రస్తుత ప్రభుత్వంపై ప్రజల్లో అసంతృప్తి మొదలైందని, నామ లాంటి వ్యక్తులు మళ్లీ పార్టీని ఏకతాటిపైకి తీసుకురావాల్సిన అవసరం ఉందని, రాబోయే కాలంలో నామను గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరి మీద ఉందని అన్నారు. అలాగే, భగవంతుడు నామకు ఆయురారోగ్యాలు,

అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని ప్రార్థిస్తున్నాను అని ఆయన పేర్కొన్నారు. కూరాకుల మాట్లాడుతూ నామ నిస్వార్థ సేవకుడని, నామ రాష్ట్రానికి నిధులు విషయంలో నాడు పార్లమెంట్ లో చేసిన పోరాటంతో పాటు, జిల్లాకు సాధించిన నిధుల విషయం బిఆర్ఎస్ హాయంలో జరిగిన అభివృద్ధి గురించి కొనియాడారు. ఖమ్మం రూరల్

బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణు మాట్లాడుతూ నామ రాజకీయాల్లో రాక ముందు నుండే ఎన్నో సేవ కార్యక్రమాలు చేశారని చెప్పారు. 2009, 2019 పార్లమెంట్ ఎన్నికల్లో లక్ష పైగా మెజార్టీ సాధించి 15వ లోక్ సభ సమయంలో తన పార్లమెంట్ నియోజకవర్గంలో ఒక లక్ష ఇరవై ఐదు వేలకు పైగా గ్యాస్ కనెక్షన్స్, ఆరవై వేలకు పైగా ఇజ్జత్ రైల్వే పాసులు అందించిన భారతదేశంలోని ఏకైక ఎంపీ నామ అన్నారు. ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గంలో ఏ గ్రామంలో చూసిన నామ చేసిన సేవ కార్యక్రమాలు, అభివృద్ధి కనిపిస్తుందని ఈ సందర్భంగా గుర్తు చేసారు. బిఆర్ఎస్ నేత కెసిఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నేతృత్వం రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ మరల అధికారంలో వస్తుందని, మొన్న పార్లమెంట్ ఎన్నికల్లో జరిగిన పొరపాటు మరల జరగకుండా నామ ను మంచి మెజార్టీతో గెలిపించుకోవాల న్నారు. బిఆర్ఎస్ వైరా రూరల్ మండలపార్టీ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నామ గెలిచిన, ఓడిన రాజకీయాల్లో రాక ముందు నుండే నిత్యం ప్రజాసేవకు పరితపించే నాయకుడు అన్నారు. రాజకీయాల్లోకి వచ్చిన నాటి నుండి బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం పాటుపడుతూ పాటుపడుతూ ప్రపంచాన్నే గడ గడలాడించిన కరోనా లాంటి విపత్తు సమయంలో రాష్ట్రంలోని ఐదు జిల్లాలో శానిటైజర్, మాస్కులు పంపిణి చేయడంతో పాటు అనేక సేవ

కార్యక్రమాలు చేయటంతో ఎంతో మందికి మెరుగైన వైద్యం అందించటానికి ఆపద్బాంధవుడులా ఆదుకున్నారని, అంతే కాకుండా ఉమ్మడి జిల్లాకు ఆరు అంబులెన్సులు నాడు తన నిధులు నుండి అందించారన్నారు. యాదవ సంఘం జిల్లా మహిళా అధ్యక్షురాలు, స్వర్గీయ చిత్తారు శ్రీహరి భార్య ఇందుమతి మాట్లాడుతూ నామ

రాజకీయ రంగంలో రాక ముందు నుండే నామ తన ట్రస్టును ద్వారా ఎన్నో ఏండ్లుగా ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు అనేక సేవా కార్యక్రమాలు చేశారని, మహిళలకు కుట్టు మిషనలు పంపిణి తో పాటు నాడు ఉమ్మడి రాష్ట్రంలో జిల్లాలో నీటి ఎద్దడి వున్నా ప్రాంతాల్లో నామ ముత్తయ్య మెమోరియల్ ట్రస్ట్ మంచి ట్యాంకర్ ద్వారా తాగు నీరు అందించారని తెలిపారు. బిఆర్ఎస్ హయాంలో మహిళలకు అన్ని విషయాల్లో ప్రాధాన్యత ఇస్తూ పలు అవకాశాలు కల్పించారని, నామ నాగేశ్వర రావు లాంటి నాయకులు మరింత కాలం పాటు ప్రజా సేవలో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బెల్లం ఉమ, నాయకులు తన్నీరు రవి, ఏదునూరి శ్రీను, సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు యాకుబ్, కృష్ణప్రసాద్, బాలకృష్ణ ఫ్యాన్స్ అధ్యక్షులు తాళ్లూరి శ్రీనివాస్, కొడగంటి ఆంజనేయులు, బిసి నాయకులు అప్పారావు, షేక్ సైదా, దినేష్, ఖమ్మం రూరల్ మండలం నుండి ఏర్పుల రాజా, కొంపెల్లి సురేష్, ఎలిశెట్టి కృష్ణ, మహిళా నాయకులు భూక్యా జ్యోతి, గద్దెల మరియమ్మ, గ్లోరీ, బిందు, చిలకాబత్తిని స్వరాజ్యంతో పాటుగా నామ సేవా సమితి నాయకులు పాల్వంచ రాజేశ్, చీకటి రాంబాబు, సరిపూడి గోపి సందేశ్, రేగళ్ల కృష్ణప్రసాద్ , పగడాల రవి, పోట్ల నితీష్, షారుక్ అర్ఫాత్, హర్ష, సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టు పరిశ్రమతో అధిక ఆదాయం

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

రైతులు సంప్రదాయ పంటలతో నష్టపోకుండా పట్టు పరిశ్రమ చేపట్టి నెలవారీ ఆదాయాన్ని పొంది అభివృద్ధి పథం వైపు సాగలని పట్టుపరిశ్రమ జిల్లా ఉపసంచాలకులు శ్రీ ముత్యాలు తెలిపినారు. వైరా మండలం రెబ్బవరం గ్రామంలోని మల్బరీ రేరింగ్ షెడ్డు ను ఖమ్మం పట్టు పరిశ్రమ ఉప సంచాలకులు శ్రీ ముత్యాలు పరిశీలించారు.



పట్టు గూళ్ళు తీసే విధానంలో మెళకువలను, నాణ్యత ప్రమాణాలను రైతులకు వివరించారు. ఖమ్మం జిల్లా భూములు సాగుకు అనుకూలమైనవి. ప్రస్తుతం ముదిగొండ, ఎర్రుపాలెం, కుసుమంచి, తిరుమలయపాలెం, వైరా మండలాల్లో సుమారు 90 ఎకరాలలో రైతులు మల్బరీ సాగు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో సహాయ పట్టు పరిశ్రమ అధికారి కామేశ్వరరావు మరియు రైతు వేల్పుల కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులకు ఆశీస్సులు



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర నూతన వధూవరులు శ్రీకాంత్ - రచన లను ఆశీర్వదించారు. దోమకొండ ఉపేందర్ -ఉమా కుమారుడు శ్రీకాంత్ వివాహం ముచర్ల క్రాస్ రోడ్ లోని ఫంక్షన్ హాల్ లో ఆదివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర ఆకుల గాంధీ ఖమ్మం జడ్పీ చైర్మన్ లింగాల కమలరాజ్ తదితరులతో కలిసి అక్షింతలు వేసి నూతన వధూవరులు ఆశీర్వదించారు. వారి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## జవహర్ లాల్‌కు ఎంపీ వద్దిరాజు ఘన నివాళులు



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు లింగాల కమల్ రాజ్, గుండాల కృష్ణ (ఆర్జేసీ),బచ్చు విజయ్ కుమార్, నాగండ్ల కోటేశ్వరరావు, మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీలతో కలిసి మాజీ ఎమ్మెల్యే బానోతు మదన్ లాల్ సోదరుడు స్వర్గీయ జవహర్ లాల్ కు ఘనంగా నివాళులర్పించారు. అసిస్టెంట్ కమాంటెండ్ (ఏసీపీ) జవహర్ లాల్ ఈనెల 7వతేదీ దురదృష్టవశాత్తు రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఆయన స్వగ్రామం ఖమ్మం జిల్లా రఘునాథ పాలెం మండలం ఈర్లపుడిలో దశదిన కర్మకాండ ఆదివారం జరిగింది. ఈ కార్యానికి ఎంపీ రవిచంద్ర మాజీ మంత్రి అజయ్ కుమార్, బీఆర్ఎస్ నాయకులు కమల్ రాజ్, ఆర్జేసీ, విజయ్ కుమార్, కోటేశ్వరరావు, మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గాంధీలతో కలిసి హాజరై స్వర్గీయ జవహర్ లాల్ చిత్రపటానికి పూలుజల్లి శ్రద్ధాంజలి ఘటించారు, ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు. స్వర్గీయ జవహర్ లాల్ సోదరుడు మాజీ ఎమ్మెల్యే మదన్ లాల్, వారి కుటుంబ సభ్యులు, బంధు మిత్రులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతితెలిపారు.

## మైనారిటీ క్యాలెండర్ అవిష్కరణ



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

తెలంగాణా రాష్ట్ర మైనారిటీ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్, ఖమ్మం జిల్లా క్యాలెండరు ను టీజీవో రాష్ట్ర అధ్యక్షులు మరియు టీఈ జేఏసీ సెక్రెటరీ జనరల్ ఏలూరి శ్రీనివాస రావు చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది మరియు టీఎన్జీఓస్ హౌసింగ్ బిల్డింగ్ కోఆపరేటివ్ సొసైటీ, ఖమ్మం కు ఏకగ్రీవంగా ఎన్నిక అయిన సందర్భంగా హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియచేయానేనైది. ఈ కార్యక్రమంలో టీఎస్ ఎంఈఎస్ ఏ హానరరీ ప్రెసిడెంట్ ఎండ్ సలీం, టీఎస్ ఎంఈఎస్ ఏజిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎస్ కే హసన్ , సయ్యద్ జిలాని టీఎస్ ఎంఈఎస్ ఏ కోశాధికారి రహీమ్, వర్కింగ్ ప్రెసిడెంట్ హాసన్ పాషా, వైస్ ప్రెసిడెంట్ ఎండ్ అస్లాం ఖాన్, యాకుబ్ పాషా, సాదిక్ అలీ, ఆర్గనైజషన్ సెక్రటరీ షేక్ బాబు, ప్రెస్, పబ్లిసిటీ సైదులు, మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# గిరిజన హక్కులను కాలరాస్తున్న కేంద్రంపై పోరాడాలి

- ఆదివాసి జాతీయ సమావేశాల్లో నేతలు పిలుపు

హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్

ఆదివాసి అధికార్ రాష్ట్రీయ మంచ్ జాతీయ సమావేశాలు కర్ణాటక రాష్ట్రం, బెంగళూరులోని సుబ్బయ్య సర్కిల్, ఎస్సీఎం భవనంలో మార్చి 15,16 తేదీలలో జరిగాయి. ముఖ్య అతిథులుగా ఆర్మ్ జాతీయ చైర్మన్ త్రిపుర మాజీ గిరిజన మంత్రి జితేంద్ర చౌదరి,మాజీ రాజ్యసభ సభ్యురాలు బృందా కారత్, జాతీయ కన్వీనర్ మాజీ పార్లమెంట్ సభ్యులు పులిన్ బిహారీ బస్కీ, భద్రాచలం మాజీ పార్లమెంట్ సభ్యులు డా.మిడియం బాబురావు, తెలంగాణ రాష్ట్రం నుండి ఆర్ శ్రీరాం నాయక్, ఎం ధర్మ నాయక్,బందారు రవి కుమార్, భూక్యా వీరభద్రం,పూసం సచిన్ తో పాటు 17 రాష్ట్రాల నుండి ఆదివాసి గిరిజన నేతలు, కేంద్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జితేంద్ర చౌదరి మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన నాటి నుండి రాజ్యాంగంలో గిరిజనులకు కల్పించిన హక్కులను కాలరాస్తోందని ఆరోపించారు. గిరిజన ప్రాంతాల్లోని విలువైన ఖనిజ సంపదను బడా కార్పొరేట్లకు దోచి పెట్టేందుకు రాజ్యాంగం






లోని ఆర్టికల్ 5,6 షెడ్యూల్ ప్రాంత హక్కులను కాలరాస్తూ అటవీ సంరక్షణ నియమాల చట్టం 2023 ను చర్చ లేకుండా బలవంతంగా పార్లమెంట్లో ఆమోదించుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. అటవీ ప్రాంతాల్లో కేంద్ర ప్రభుత్వం ఇష్టానుసారం ఖనిజ తవ్వకాలకు అనుమతులు ఇవ్వడం వలనా లక్షలాదిమంది గిరిజనులు నిర్వాసితులుగా మారి బలవంతంగా అడవుల నుండి బలవంతంగా గెంటి ఆవేదన వ్యక్తం చేశారు. రాబోవు కాలంలో గిరిజన నిర్వాసితులపక్షాన పోరాడాలని పిలుపునిచ్చారు. శ్రీమతి బృందా కారత్ మాట్లాడుతూ తరతరాలుగా గిరిజన తెగలు అనుసరిస్తూ కాపాడుకుంటూ వస్తున్న తెగల సంస్కృతి, ఆచారాలు,ఆహార అలవాట్లపై బిజెపి, ఆర్ ఎస్ ఎస్,విశ్వ హిందూ పరిషత్ వంటి సంస్థలు మనువాద సంస్కృతిని బలవంతంగా రుద్ది హైందవీకరించే ప్రయత్నం చేస్తున్నాయని విమర్శించారు. ఇటువంటి ప్రయత్నాల వల్ల గిరిజన తెగలు ఉనికిని కోల్పోయి తీవ్ర ప్రమాదంలో పడే అవకాశం ఉందన్నారు. గిరిజన తెగలు ఏ మతానికి సంబంధం లేకుండా జాతీయ జనాభా లెక్కల సర్వేలో షెడ్యూల్డ్ ట్రైబ్ గా గుర్తింపు కాలాన్ని ఇచ్చి సర్వే చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ నుంచి హాజరైన కేంద్ర కమిటీ సభ్యులు మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేవెళ్ల డిక్లరేషన్ పేరుతో గిరిజనులకు 16రకాల హామీ చేసిందని ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని త్వరలోనే రాష్ట్ర వ్యాప్త ఉద్యమాన్ని చేపడతామని తెలిపారు. వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో కలపాలని బిజెపి పార్టీ వైఖరిలో భాగంగానే ఆ పార్టీ పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణ మాట్లాడాన్ని వ్యతిరేకిస్తూ కలిసి వచ్చే గిరిజన సంఘాలతో రాబోయే కాలంలో ఆందోళనలు నిర్వహించాలని పిలుపు నిచ్చారు.

# బీఆర్ఎస్ నాయకుల తీరుకు కాంగ్రెస్ నిరసన

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

టీపీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ సూచనల మేరకు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ పిలుపు మేరకు ఆదివారం జిల్లా, నగర కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకుల అనుచిత విధానాలను ఖండించారు. దళిత నాయకుల పట్ల దళిత ప్రజా ప్రతినిధుల పట్ల అనుచితంగా, అమర్యాదగా అవమానపరిచే విధంగా ప్రవర్తిస్తున్నారని ఆరోపించారు. అందుకు నిరసనగా రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా పాత బస్టాండ్ సెంటర్ లో నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహ్మద్ జావేద్ అధ్యక్షతన, శ్రేణులతో కలిసి కేటీఆర్, జగదీశ్వర్ రెడ్డి ల దిష్టి బొమ్మలు దగ్ధం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహ్మద్ జావేద్, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి చైర్మన్ నాయుడు సత్యనారాయణ మాట్లాడుతూ.. మొన్న శాసనసభలో స్పీకర్ ప్రసాద్ కుమార్ పట్ల శాసనసభ సభ్యులు జగదీశ్వర్ రెడ్డి ఏక



వచనంతో మాట్లాడి సభా మర్యాదను మంట గలిపారని, దళితులను అనేక రకాలుగా మోసం చేసిన బి ఆర్ ఎస్ నాయకులు ఇకనైనా వారి ధోరణి మార్చుకోవాలని హెచ్చరించారు, అనంతరం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో పత్రికా విలేఖరులతో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు జిల్లా అనుబంధ అధ్యక్షులు దొబ్బల సౌజన్య, కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొక్కా శేఖర్ గౌడ్, పుచ్చకాయల వీరభద్రంలతో కలిసి మాట్లాడుతూ గతంలో శాసనసభ సభ్యులు సంపత్ కుమార్ ను అసెంబ్లీ నుంచి బర్తరఫ్ చేశారని, లోక్ సభ స్పీకర్ గా తెలంగాణ బిల్లును పాస్ చేసిన మీరాకుమార్ తెలంగాణకు వచ్చి కె సి ఆర్ ను అపాయింట్ మెంట్ అడిగితే ఇవ్వకపోగా, నేరెళ్ల దళితులను పరామర్శించడానికి వెళ్లిన మీరా కుమార్ ని, రాష్ట్ర నాయకులను అరెస్ట్ చేశారని, వారి పరాకాష్టకు నిదర్శనంగా మొన్న శాసనమండలి సభ్యులు జగదీశ్వర్ రెడ్డి స్పీకర్ ను అవమాన పరచే విధంగా మాట్లాడిన జగదీశ్వర్ రెడ్డిని, కె టి ఆర్ భవిష్యత్ లో ఇలా జరగకుండా వారి అధినాయకుడు కె సి ఆర్ చూడాలని, లేని పక్షంలో మా అధినాయకత్వం చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా ఆర్టీఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న, నగర ఓబీసీ, మైనారిటీ ఎస్టీ సెల్, అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, షేక్ అబ్బాస్ బేగ్ శంకర్ నాయక్, కార్పొరేటర్లు లాకావత్ సైదులు నాయక్, రాపర్తి శరత్, చామకూరి వెంకటనారాయణ, మందడపు లక్ష్మీ మనోహర్, బండి నాగేశ్వరరావు, వాసీం, భూక్యా సురేష్ నాయక్, నూకారపు వేంకటేశ్వరరావు, పర్వత శ్రీనివాస్, భీరెడ్డి రమేష్, కాసిన్ని శ్రీనివాస్, సాదె శంకర్, యాస బోయిన శ్రీశైలం, మహమూద్, యశ్వంత్ ,జానీ, జాకీర్ హుస్సేన్, గుంటి భవాని, ఉరుకొండ్ చంద్రిక, బలుసు, లక్ష్మీ, జ్యోతి, రమాదేవి తదితర నాయకులు పాల్గొన్నారు.

# జవహర్ లాల్ పలువురి ఘన నివాళి

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మేడ్చల్ జిల్లా పోలీస్ కేంద్రం వైస్ ప్రిన్సిపాల్ , డిఎస్పి , వైరా మాజీ ఎమ్మెల్యే సోదరుడు జవహర్ లాల్ కర్మ , సంతాప సభ లో పలువురు ఘనంగా నివాళులు అర్పించారు. ఆదివారం చిన్న ఈ ర్లపూడి గ్రామంలో ఆయన కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు సమక్షంలో జరిగిన కర్మ , సంతాప సభ లో లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బానోతు బద్రు నాయక్ , వీరనరీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్యా



ఉపేంద్ర బాయి , ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజా సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ రవీంద్ర నాయక్ లు పాల్గొని , ఘనంగా నివాళులు అర్పించారు. కొద్దిసేపు జవహర్ లాల్ చిత్రపటం ఎదుట శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన సేవలను కొనియాడారు. మృతుడు జవహర్ లాల్ సోదరులు వైరా మాజీ శాసనసభ్యులు మదన్ లాల్ , ఎఫ్ సి ఐ మేనేజర్ సుందర్ లాల్ , కుటుంబ సభ్యులకు సంతాపం , సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సమితి కార్యదర్శి స్పందన, మీడియా ఇన్చార్జి త్రివేణి ,జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మి ,ఉపాధ్యక్షురాలు విజయ, గౌరవ సలహాదారులు కే .లక్ష్మి ,పి .జ్యోతి పాల్గొని ,నివాళులు అర్పించారు.

## ముత్యాల లక్ష్మి నారాయణమ్మ మృతి

- మాజీ ఎంపీ నామ సంతాపం

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్



మాజీ మంత్రివర్యులు వనమా వెంకటేశ్వరరావు సోదరీమణి మరియు ముత్యాల వీరభద్రం, ముత్యాల రమణమూర్తి ల మాతృమూర్తి ముత్యాల లక్ష్మి నారాయణమ్మ ఆదివారం ఉదయం పరమపదించారు. ఈ విషాద వార్తను తెలుసుకున్న బీఆర్ఎస్ మాజీ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ఒక ప్రకటనలో విచారం వ్యక్తం చేశారు. ముత్యాల లక్ష్మి నారాయణమ్మ ఆత్మకు శాంతి కలగాలని భగవంతున్ని ప్రార్థించారు. అలాగే, వారి కుటుంబ నామ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# రేపటి భవితకు విద్యే పునాది






కొణిజర్ల, కెరటం న్యూస్

రేపటి భవితకు విద్య పునాది కనుక పదవ తరగతిలో మంచి ఫలితాలు సాధించి మండల స్థాయిలో గుర్తింపు సాధించాలని ప్రధానోపాధ్యాయులు వి. రాజశేఖర్ కోరారు. శనివారం తుమ్మలపల్లి ఉన్నత పాఠశాలలో పదవతరగతి విద్యార్థులకుపరిక సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ సమకూర్చిన పరీక్షా సామాగ్రిని అందజేసిన సందర్భముగా ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్ మాట్లాడారు. పరీక్షా సామాగ్రిని ప్రధానోపాధ్యాయులు తో పాటు ట్రస్ట్ తరఫున మైలవరపు పుల్లారావు, నల్లా సాయిబాబా విద్యార్థులకు అందించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు కె.రమేష్, సత్యనారాయణ, జి.రమేష్, భద్రయ్య, హరీష్, పద్మ పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి వర్యా ఆలకించండి...

- సీఎం రేవంత్‌కు మేళ్లచెరువు లేఖ
- తెలుగు యూనివర్సిటీ పేరు మార్చ వద్దు...
- ఆర్య వైశ్య సమాజం తరపున వినతి

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

అయ్యా సీఎం రేవంత్ రెడ్డి గారు.. ఆర్యవైశ్య జాతి నాయకులలో ఒకరైన అమరజీవి పొట్టి శ్రీ రాములు గారి పేరు తెలుగు యూనివర్సిటీ నుండి మార్పు చేసి సురవరం గారి పేరు నిర్ణయించడం విషయంలో వైశ్యజాతి జీర్ణించుకో లేదని ఖమ్మం శ్రీ వాసవి కన్యకప్రమేశ్వరి దేవాలయం అధ్యక్షులు మేళ్లచెరువు వేంకటేశ్వర రావు తెలుగు జాతి ఆర్య వైశ్య సమాజం తరపున సీఎం రేవంత్ రెడ్డి కి విన్నవించారు. ఈ మేరకు మేళ్లచెరువు వేంకటేశ్వర రావు సీఎం రేవంత్ రెడ్డి కి ఒక బహిరంగ లేఖను రాశారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.... తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు... తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆశీస్సులతో కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రిగా మీరు పాలనాధ్య క్షుడిగా, ప్రజల అభినందనలు పొందటం మేము అభినందిస్తున్నాం. అన్నివర్గాల ప్రజలతోపాటు మేము ఆర్యవైశ్యులు కూడా సంపూర్ణ సహకారం అందిస్తున్నామని మేళ్లచెరువు తన లేఖలో పేర్కొన్నారు. ప్రజాసేవలో ముందుంటూ, సమాజానికి అండగా వుండే ఆర్యవైశ్య జాతి నాయకులలో ఒకరైన అమరజీవి పొట్టి శ్రీ



రాములుగారి పేరు తెలుగు యూనివర్సిటీ నుండి మార్పు చేసి సురవరం గారి పేరు నిర్ణయించడం విషయంలో వైశ్యజాతి జీర్ణించుకోలేదని మీకు వినమ్రంగా తెలియజేయుచున్నాం. సురవరం గారి పేరు మీద ఇంకా ప్రతిష్టాత్మకమైన సంస్థల కు నామకరణం చేయండి, మాకు అభ్యంతరం లేదు. తెలుగు ప్రజల ప్రయోజనాలకు స్పందించి, భాషా ప్రయుక్త సాధనకై తన ప్రాణ త్యాగం చేసిన మహనీయుడి పేరు మార్చటం వైశ్య జాతి అంగీకరించదని, మా మనోభావాలను గాయపర చటం ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని మీకు తెలియజేస్తున్నాం. అతి చిన్నవ యస్సులో ఒక జాతీయ పార్టీకి ముఖ్యమంత్రి అయి ఒక మహనీయుని పేరు మార్పుచేస్తే అది ఆంధ్రప్రాంతవాసునిగా మీరు ధృవీకరించుతున్నట్లుగా వైశ్య జాతికి తప్పుడు సంకేతం ఇచ్చినట్లుగా భావిస్తారు. భాషా ప్రయుక్త రాష్ట్రవాదిగా ఆమరణ నిరాహారదీక్ష చేసిన నాయకుని పేరు మార్పు చేయవద్దని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దివ్య మంగళ ఆశీస్సులతో వినమ్రంగా మీకు తెలియ జేసుకుంటున్నాను. వైశ్యజాతిని గౌరవిస్తూ ఒక జాతీయ పార్టీ మహిళా ముఖ్యమంత్రిని చేస్తే, మీరు ఇక్కడ పేరుమార్చడం సమంజసం కాదు. ఆనాడు మద్రాస్ రాష్ట్రం లో ఒక మధుర గాయకుడు గళంతో తెలుగు ప్రజల పౌరుషం ప్రకంపనలను సృష్టించి తెలుగు జాతి ఖ్యాతిని నిలబెట్టింది, ఒక కులానికి కాదు, ఇది తెలుగు ప్రజల గర్వకారణం. మా కులదేవత శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి వైశ్య మాత కాదు, విశ్వమాత గా కోరినవారికి కొంగుబంగారమై విరజిల్లుతు న్నది. మహాత్మా గాంధీ వైశ్య పిత కాదు ఆయన జాతి పిత గా కాంగ్రెస్ పార్టీకి ఆశీస్సులు అందజేస్తున్నారు. అమరజీవి వైశ్య జాతికి కాదు తెలుగు ప్రజల భాషా ప్రయుక్త వాదిగా గౌరవం సంపాదించిన మహనీయుడు తెలుగు జాతి ప్రజలందరూ ముక్తకంఠంతో ప్రభుత్వానికి తెలియజేసి, పేరుమార్పు నిలుపుదలచేయాలని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అధ్యక్షునిగా వినమ్రంగా కోరుకుంటున్నానని ఖమ్మం శ్రీ వాసవి కన్యకప్రమేశ్వరి దేవాలయం అధ్యక్షులు మేళ్లచెరువు వేంకటేశ్వర రావు తెలుగు జాతి ఆర్య వైశ్య సమాజం తరపున సీఎం రేవంత్ రెడ్డి కి విన్నవించారు.

# వైరా బోడేపూడి వైద్య శిబిరం విజయవంతం

- 117 నెలలుగా వైద్య శిబిరం నిర్వహణ.
- వేసవి కాలంలో బీపీ, షుగర్ పేషెంట్లు జాగ్రత్తగా ఉండాలి
- వైద్య బృందం చీకటి భారవి, జట్ల రంగారావు, పిల్లలమర్రి సుబ్బారావు



**వైరా, కెరటం న్యూస్ ప్రతినిధి**

బోడేపూడి కళానిలయం ఆద్వర్యంలో ప్రతి నెల మూడవ ఆదివారం స్థానిక సిపిఐ(ఎం) కార్యాలయం బోడేపూడి వేంకటేశ్వ రరావు భవనం నందు నిర్వహి ంచే వైద్య శిబిరాన్ని ఆదివారం 117వ నెల విజయవంతంగా నిర్వహించారు. బోడేపూడి వైద్య శిబిరం ద్వారా గత 117 నెలలుగా షుగర్, బిపి, కొలెస్ట్రాల్, గ్యాస్, అల్సర్ తదితర వ్యాధులకు నెల రోజులకు సరిపడా మందులను 100 రూపాయ లకు అందిస్తున్నారు. ఈ వైద్య శిబిరంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ చీకటి భారవి, డాక్టర్ జట్ల రంగారావు, డాక్టర్ పిల్లల మర్రి సుబ్బారావు బృందం ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందిస్తున్నారు. 117నెలలుగా బోడేపూడి వైద్య శిబిరం డాక్టర్ల బృందం ప్రతి నెలా క్రమం తప్పకుండా హాజరు కావడం, ఉదయం 6 గంటల నుండే వాలంటీర్లు నిబద్ధతతో పని చేయటం వల్ల విజ యవంతంగా ముందుకు సాగుతూ వేలాది మంది పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందిస్తు న్నారు. ఈ సందర్భంగా ప్రముఖ వైద్యులు డాక్టర్ చీకటి భారవి, బోడేపూడి కళానిలయం కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ ప్రతి రోజూ వ్యాయామం చేయ డం, పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యవంతమైన సమా జాన్ని నిర్మించ వచ్చునని అన్నారు. షుగర్, బిపి మందులు దీర్ఘకా లంగా వాడే వారు గుండె, కిడ్నీ, న్యూరో సంబంధించిన పరీక్షలు తరచూ చేయించుకోవాలని అన్నారు. ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నప్పుడు బీపి, సుగర్, గుండె, ఇతర అనారోగ్య లక్షణాలు ఉన్న వారు జాగర్తగా ఉండాలని తెలిపారు. వేసవి కాలంలో వడదెబ్బ తగలకుండా ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఎట్టిపరిస్థితు ల్లో ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నప్పుడు బయట ఎక్కువగా తిరగవద్దని, రోజువారీ గా తగినన్ని చల్లని మంచినీరు ఎక్కువగా తాగాలని సూచించారు. ఈ కార్యక్రమం లో బోడేపూడి వైద్య శిబిరం బాధ్యులు సుంకర సుధాకర్, చింతనిప్పు చలపతి రావు, బొంతు సమత, గుడిమెట్ల రజిత, గుడిమెట్ల మోహనరావు, తోట నాగేశ్వ రరావు, అనుమోలు రామారావు, మాదినేని రజిని, మల్లెంపాటి ప్రసాద రావు, హరి వేంకటేశ్వరరావు, పాసంగు లపాటి చలపతిరావు, యనమద్ది రామకృ ష్ణ, కంభంపాటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ముస్లింల ప్రేమ అభిమానం మరువను..

- రాష్ట్రమంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ముస్లింల ప్రేమ అభిమానం ఆప్యాయతలే ఈ స్థానంలో నిలబెట్టాయని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం ఉదయం తనను కలిసిన ఖమ్మం రూరల్, ఎదులాపురం మున్సిపాలిటీ ముస్లిం మైనార్టీలను ఉద్దేశించి, తన క్యాంప్ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. ముస్లింలు తనను ప్రేమ, అభిమానం ఆప్యాయతలు ఏ విధంగా పంచారో శీనన్న గూడా అదేవిధంగా వారి కష్టాలలో,




అవసరాలలో పిలిచే పలికే వ్యక్తిగా గతంలో ఎలా ఉన్నాను అలాగే ఉంటానని పేర్కొన్నారు. ఖమ్మంలో రూరల్ మండలంలో, ఏదులాపురం మున్సిపాలిటీలో ముస్లింలు చెప్పిన సమస్యలను త్వరిత గతీతంగా రెవెన్యూ శాఖ నాదే కాబట్టి, పరిష్కరిస్తానని హామీలు ఇచ్చారు. మసీదు, షాదీ ఖానా విషయాలు ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తానని, అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న దృష్ట్యా ఏదో ఒక రోజు వచ్చి, ఇఫ్తార్ విందు ఏర్పాటుపై మాట్లాడుతానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎదులాపురం మున్సిపాలిటీ, కమ్మ రూరల్ మండలం జే ఏ సి నాయకులు సయ్యద్ సాదిక్ అలీ, మహమ్మద్ గౌస్ పాషా, మహమ్మద్ హుస్సేన్, షేక్. నజిరుద్దీన్, మొయిన్, హసన్, యాసీన్, జబ్బార్, ఆరిఫ్, రషీద్ , ఖలీల్, జానీ, జావేద్, జాఫర్, యాసిన్, నవాబ్, షరీఫ్ , రఫీ, జానీ ఖాన్, మౌలాలి, మిర్జావలి ,యూసుఫ్, మస్తాన్ ,ఖాదర్ ,అబూబకర్, మదార్, మహబూబ్ సాహెబ్, బాజీ లు ఎదులాపురం మున్సిపాలిటీ , ఖమ్మం రూరల్ మండలం లోని ముస్లిం మైనార్టీ సమస్యలపై వినతి పత్రాన్ని సమర్పించారు.

# తొలి తరం కమ్యూనిస్టు యోధుడు, ఆదర్శజీవి కె.యల్.

**కె.ఎల్. 14వ వర్ధంతి సభలో నున్నా నాగేశ్వరరావు**

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటయోధులు, సిపిఎం సీనియర్ నాయకులు, మాజీ ఎం.ఎల్.ఎ. కొండపల్లి లక్ష్మినర్సింహారావు (కె.ఎల్.) ఎన్నటికీ ఆదర్శప్రాయుడని, ఆయన ఆశయ సాధనలో నడవడమే మనం ఆయనకిచ్చే నిజమైన నివాళి అని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు



కొనియాడారు. స్థానిక సుందరయ్య భవనంలో జిల్లా ఆఫీసు కార్యదర్శి ఆర్. ప్రకాష్ అధ్యక్షతన కె.ఎల్. 14వ వర్ధంతి సభ కార్యక్రమం జరిగింది. ముందుగా కె.ఎల్. చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం జరిగిన సభలో నున్నా మాట్లాడుతూ, జాతీయోద్యమ స్ఫూర్తితో స్కూల్‌లో చదువుకొనే రోజుల్లోనే ఖమ్మం పట్టణంలో రైతు బండి పట్టాల ఉద్యమంలో పాల్గొని అరెస్ట్ చేసి 13 మాసాలు జైలు జీవితం గడిపారని తెలిపారు. జాతీయోద్యమ పోరాటంలో వరంగల్ మట్టెవాడ స్కూల్‌పై జాతీయ జెండా ఆవిష్కరించినందుకు 3 సం.లు జైళ్ళో పెట్టారని, దాని వలన ఆయన చదువు కూడా ఆగిపోయిందని తెలిపారు. కమ్యూనిస్టు పార్టీపై నిషేధం ఉన్నందున 1952లో పి.డి.ఎఫ్. అభ్యర్థిగా ఇల్లందు నియోజకవర్గం నుండి 3 సార్లు గెలిచారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు, ఎం.సుబ్బారావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాదినేని రమేష్, యర్రా శ్రీనివాసరావు, జిల్లా నాయకులు వై.శ్రీనివాసరావు, నర్రా రమేష్, వాసిరెడ్డి వీరభద్రం, పగడాల నాగేశ్వరరావు, నెల్లూరి వీరబాబు, జె.వెంకన్నబాబు, తుడుం ప్రవీణ్, వినోద్, గుమ్మడి బిక్షం, పాపిట్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.